## Naani - by SJ Surya

Back

| | |
|---|---|
| Language | : Telugu |
| Music Director | : AR Rahaman |
| Lyric Writers | : Veturi, Sirivennela, Bhuvanachandra |
| Singers | : SPB, Shankar Mahadevan, Hariharan, Unni Krishnan, Kunal, Karthik, Blaze, Sadhana Sargam, Nitya Sree, Sujata, Purnima, Sunita, Tanvi |
| Actors | : Mahesh, Amisha Patel |
| Director | : SJ Surya |
| Reviewer | : Shri (Shrigo) |

---

రహమాన్ చాలా రోజుల తరువాత తెలుగు లో డైరెక్ట్ గా ఇస్తున్నాడు, అదీ మహేష్ కి అనేసరికి అంచనాలు పెరిగి పోయాయి. "నాని" పాటలు మనల్ని ఏమీ డిసప్పాయింట్ చేయవు కాని, నచ్చాలి అంటే కొంచెం ఎక్కువ సార్లు వినాలి. వినగా వినగా నచ్చే పాటలు. ఒక్కసారి నచ్చాయంటే చాల రోజుల పాటు వింటాము!



వయసే ఇరవై ఎని మిది మనసె ఎని మిది ఎని మిది

రాప్ స్టైల్ లో సాగే ఇంట్రొడక్టరీ సాంగ్. కార్తిక్, బ్లేజ్, సునీత, తన్వి లు పాడారు. వేటూరి రాసిన ఈ పాట లో కృష్ణ, మహేష్ ల సినిమా పేర్లు వస్తాయి. యూత్ ని, అభిమానుల నీ టార్గెట్ చేసే పాట. వినగానే ఇష్టపడతాము.
సాహిత్యం: 3/5 సంగీతం: 3.5/5

చక్కెర ఎక్కడ నక్కిన

మంచి సాహిత్యం, తగ్గట్టు గా సంగీతం! యస్. పి. బాలసుబ్రమణ్యం , సుజాత లు పాడారు. సంగీతం లో భారతీయత ఎక్కువ. సిరివెన్నెల రాసిన ఈ పాట ఒకటి కన్నా ఎక్కువ సార్లు వింటే ఆకట్టుకునే పాట.
సాహిత్యం: 4/5 సంగీతం: 4/5

వస్తా నీ వెనక..
వినసొంపైన పాట. హరిహరన్, హరిణి లు పాడారు. కొన్ని పాత రహమాన్ పాటలు గుర్తు కు వస్తాయి. తెర పై బాగుండే పాటల్లో ఇది ఒకటి. సిరివెన్నెల రాసిన పాట.
సాహిత్యం: 3/5 సంగీతం: 3.5/5

నాకు నువ్వు నీకు నేను..
హరిహరన్, పూర్ణిమ లు పాడారు. గమ్మత్తు అయిన పాట. సిరివెన్నెల రాసిన పాట ఇది. రాప్ స్టయిల్ లో సాగుతుంది. వినగా వినగా బాగుండే పాట.
సాహిత్యం: 3/5 సంగీతం: 3.5/5

పెదవే పలికిన మాటల్లోనే తీయని మాటే అమ్మ..
చంద్రబోస్ రాసిన పాటల్లో ఆణిముత్యం. ఉన్నిక్రిష్ణన్, సాధనా సర్గమ్ పాడారు. ఈ ఆల్బం మటుకు ఈ పాట గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మతనం లోని కమ్మదనాన్ని చెప్పింది ఈ పాట.
సాహిత్యం: 3/5 సంగీతం: 3.5/5

స్పైడర్ మాన్ స్పైడర్ మాన్
నెమ్మది గా సాగే పాట. కునాల్, పుర్ణిమ లు పాడారు. సిరివెన్నెల రాసారు. చెప్పుకోవడానికి ఏమి లేని టిపికల్ రహమాన్ సాంగ్.
సాహిత్యం: 2.5/5 సంగీతం: 2.5/5

మార్కండేయ..
మహేష్ కి రెగ్యులర్ గా పాడే శంకర్ మహదేవన్ సిత్యశ్రీ తో కలిసి పాడాడు. వేటురి తనదైన శైలి లో రాసారు. ఆల్బం లో కిక్కు ఎక్కించే పాట. పినగానే నచ్చుతుంది.
సాహిత్యం: 3/5 సంగీతం: 3.5/5

రేటింగ్స్ గోల పక్కన పెడితే ఆల్బమ్ లో టాప్ సాంగ్స్ అమ్మ పాట, వస్తా నీ వెనక, చక్కెర, మార్కండేయ పాటలు. అన్నీ పినగా పినగా ఎక్కే పాటలే.. ఒక ఆల్బం లొ అయిదు పాటలు బాగున్నాయి అంటే తప్పకుండా మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ఉంటుందీ ఆల్బం.